
సిసింధ్రులు



ప్రత్యేకమైన ఆకర్షణ ఒక్కొక్క ఆడపిల్లలో ఒక్కొక్కచోటగూడు కట్టుకుంటుంది. జయలక్ష్మికి విశాలమైన వెడల్పులూ రసాలు కురిసే పెద్ద నోరూ ప్రత్యేకాకర్షణ. ఆనోరూ ఆచూపూ ఆవెడల్పులూ రుచి మరిగిన మగవాడెవడూ బయటకు పోలేడు అంతగా వెద్దపనేదైనా వుంటే రేపటికి వాయిదా వేసుకుంటాడే తప్ప! ప్రపూర్ణావారి 'బలేఅల్లుడు' లో చంద్రమోహన్ ఏదో ఒలకబోసుకుంటున్నాడామె దగ్గర గుండెల మీద చెయ్యేసుకుని!

షావుకారు జానకికి బహిరంగ లేఖలు

నిర్మాతలేఖ

శ్రీమతి షావుకారు జానకిగారికి నమస్కారములు—

షావుకారు జానకిగారికి నమస్కారములు— సావాసగాళ్ళు శతదినోత్సవంలో మీ మాటలు విన్నాను. స్టార్ వేల్యూ డిమాండ్ అన్నమాటలు మీకు నచ్చవన్నారు. అవి నాకు అప్రస్తుతం. పోతే నిర్మాతల మీద (యీ నాటి) ఒక చిన్న దాడి చేశారు. మీ మేకప్‌మేన్ను పక్కకి పిల్చి యాభై రూపాయలడిగి పుచ్చుకుని ఆర్టిస్టులకూ టెక్నీషియన్లకూ టిఫిన్లూ కాఫీలూ తెప్పించే నిర్మాతలు బయలుదేరారీనాడు అన్నారు మీరు. అవును. నిజమే. అక్కడే బాధకలిగింది నాకు. ఈ రోజు మీ మేకప్ మేన్ దగ్గర యాభై రూపాయలు అప్పు తీసుకున్న అభాగ్యుడు రేపు మీలాటి ప్రముఖ తారలకు లక్షలిచ్చే నిర్మాత కాలేడన్నది ఎక్కడుంది చెప్పండి! జీవితం ఒక జూదం నాదృష్టిలో. ఆ జూదంలో కొందరు గెలుస్తారు. కొందరు ఓడిపోతారు. మీ ప్రశంసల్ని అందుకున్న నాగిరెడ్డిగారు మీరు నటించిన తొలిచిత్రం షావుకారును ఎంత డబ్బుతో తీశారట! వాల్‌పోస్టర్లు కూడా మామూలు ప్రింటింగ్ ప్రెస్సులో ప్రింటు చేశారు. మీకు తెలియదా? శ్రీ చక్రపాణిగారు బక్కచిక్కిన యువ పత్రికకు ఏటరు రాసుకుంటూ బీడీలు కాల్చుకునేవారా రోజుల్లో అదే ప్రెస్సులో. మీకు తెలుసు! కాలం కలిసొచ్చింది. స్టూడియో ఓనర్లుగా మారిపోయారు. మీ మేకప్‌మేన్ దగ్గర యాభై రూపాయలడుక్కున్న ఆ నిర్భాగ్య నిర్మాత అదృష్టం కలిసొస్తే రెండో చిత్రానికి లక్ష యిచ్చి మిమ్మల్ని బుక్ చెయ్యడనీ ఇంపాలాకార్లో తిరగడనీ ఏముంది చెప్పండి! తాత్కాలికంగా వుండే ఓటమిని న్యూనత పరచవచ్చునా మీలాటి మహిళా మణులు? మీరనుకున్నట్టు రేపు అతగాడు మరింత శిధిలమైపోవచ్చుకూడా. ఒప్పుకుంటాను. సుమారు ముప్ఫయ్ చిత్రాలు నిర్మించిన కన్నాంబ భర్తగారైన నాగభూషణంగారికి సరిగ్గా అన్నంపెట్టిందా యింతటి స్టేటస్సున్న మీ పరిశ్రమ చివరి రోజుల్లో? రైలెక్కినవాడు ఎక్కబోయేవాణ్ణి చోటు లేదని తోసెయ్యడం లాటిదేగదా యిది?

పైడిపర్రు పాపయ్య
నిర్మాత

ఆర్టిస్టులేఖ

అమ్మా! తల్లీ! జానకీ,

నా ఆయుష్షుకూడా పోసుకుని బ్రతుకు. ఈనాటి ఫిలిం పరిశ్రమ ఎంత దౌర్భాగ్యంగా తయారైందో విప్పి చెప్పావు సావాసగాళ్ళు శతదినోత్సవంలో. ఆడవాళ్ళు సిగ్గు భిడియాలు ఒదిలేస్తే మగవాడు మానాభిమానాలు ఒదిలేశాడు. ఎన్నో ఆశలతో మీలాగే ఆర్టిస్టునౌదామని మద్రాసు వచ్చాను నేను. ఓ నాయుడుగారు సెట్టులన్నీ చేసి పనికొస్తావని చెప్పిచెప్పి చివరికి నా బోటి కొత్త పిల్లల్ని ఒదిలేసి పేరున్న పాతవాళ్ళనే వేసుకున్నారు. అయిదువేలు పెట్టుబడి పెడితే సెకండ్ హీరోయిన్ వేషం యిస్తానన్నాడు ఒక నిర్మాత. ఫస్టు హీరోయిన్ దగ్గర పదివేలూ హీరోవేషగాడి దగ్గర పదివేలూ చివరికి ఒక హాస్యనటుడి దగ్గర మూడొందలూ కూడా తీసుకున్నాడు. ఆశపుట్టి అయిదు వేలూ యిచ్చాను ఒక మహమ్మద్ యిబ్రహీమ్‌కు గత్యంతరం లేక దేహాన్ని తణఖా పెట్టి. ఆ నిర్మాత మమ్మల్ని ఓ యిరవై మందిని వరంగల్ ప్రాంతంలో ఓ పల్లెటూరికి పట్టుకుపోయాడు ఔట్ డోర్ షూటింగుకని. సినిమా వాళ్ళంటే మోజు బాగావున్న ఆ వూరి మోతుబర్లు ఉచితంగా భోజనాలు పెట్టారు యిరవై రోజులపాటు మాకు. పన్నెండు రీళ్ళయిన తర్వాత డబ్బయిపోయింది. అతగాడు రహస్యంగా మా దగ్గర ఏడిచిన ఏడుపుకు సానుభూతి చూపించీ, మా భవిష్యత్తుని ఆశించీ చుట్టుపట్ల మోతుబర్లకందరికీ ప్రతిరోజూ ఒళ్ళమ్ముకుని ఆ డబ్బుకూడా అతగాడికే యిచ్చాం. సినిమా చాలా "చీప్"గా పూర్తయిపోయింది. ఏరియాల వాళ్ళని ఎలా ఎట్రాక్ట్ చేశాడో గాని చేశాడు. లాభాలు బాగా మిగిలాయి. చిత్రమేమిటంటే ఆ చిత్రంలో రెండు మూడు షాట్లలో తప్ప నేను లేను. ఫిలిం లేని కెమెరా రన్‌అయింది నాలాగే మరో యిద్దరు ముగ్గురు డబ్బిచ్చి ఒళ్ళమ్ముకుని ఆదుకున్న వాళ్ళమీద! షూటింగ్ అయిపోగానే మమ్మల్ని ఆ వూరికి ఒదిలేసి అతగాడు చెక్కేశాడు! ఇది యీ నాటి నిర్మాత బ్రతుకు! మా దౌర్భాగ్యం!

అప్పికట్ల వరద
సినీతార

హీరోలేఖ

శ్రీమతి జానకి గారికి, నమస్తే!

మీ ఉపన్యాసం విన్నాను. మీ బాధ గమనించాను. మాకు పేరొచ్చింది. గ్లామరేర్పడింది. స్టార్ వేల్యూ పెరిగింది. డిమాండ్ హెచ్చింది. "ఇదంతా నేనొప్పుకోను యిదంతా నాన్సెన్స్" అన్నారు మీరు. మీరు ఒప్పుకుంటే మాకు స్టార్ వేల్యూ రాలేదు. మీరు ఒప్పుకోకపోతే పోదు. మీ మాటలకు సభికులు చప్పట్లు కొట్టారు. చూశాను. అది నిజానికి వాళ్ళ అలవాటు. ఒకర్ని మరొకరు విమర్శిస్తున్నప్పుడల్లా వాళ్ళు అదే చేస్తారెప్పుడూ. మాకు స్టార్ వేల్యూ అన్నది ఒట్టి నాన్సెన్స్ అనిమీరనగానే వాళ్ళకి ఆనందం కలిగింది.

ఇది శుద్ధ చేతగాని తనం సినికిజం అంటాను నేను. ఇప్పుడు మీకు తమిళంలో పెద్ద డిమాండ్ వుంది. స్టార్ వేల్యూ వుంది. కనుకనే లక్ష అడుగుతున్నారు మీరు. మీ కారణంగా మీ ప్రతిభ కారణంగా హిట్టయిన చిత్రాలు ఎన్నిలేవు? ఆ గొప్పదనాన్ని మీరు అనుభవించడం లేదా! అలాగే మేమూ అనుభవిస్తున్నాం. మేము మరింతగా అనుభవిస్తున్నాం హీరోలం గనుకా హీరోయిజం యిప్పుడు ప్రజల మన్నన పొందుతోంది గనుకా. మనకు స్టార్ వేల్యూ లేకపోతే లక్షలు ఎవడిస్తాడుపట్టుకొచ్చి? ప్రజల్లో మనకున్న డిమాండే మనస్టార్ వేల్యూ. మనం లేకుండా సినిమాలు తియ్యడానికి ఎన్ని దమ్ములుండాలి యీ రోజుల్లో నిర్మాత అన్నవాడికి! నా తో ఏకీభవిస్తారనుకుంటాను. వుంటాను.

మీ రావు (హీరో)

జర్నలిష్టు లేఖ

జానకిగారూ! నమస్సులు!

సావాసగాళ్ళు శతదినోత్సవంలో మీ ప్రసంగం విన్నాను. ఇంగ్లీషులో మాట్లాడినా తెలుగులోమాట్లాడినా మీకు మీరే సాటి. మీ నవ్వూ మీ మాటా మీ మూర్తీ మీ సమయస్ఫూర్తీ చూస్తున్నంతసేపూ పురివిప్పిన నెమలి కనిపిస్తుంది నాకు మీలో. అంతా బాగానే వుంది. కాని యీ నాటి స్టేటస్‌లేని స్ట్రెచర్‌లేని నిర్భాగ్యుడైన నిర్మాత మీద మీ విసురు ఎందుకో భరించలేకపోయాను.

పైకి రావాలని అందరికీ వుంటుంది.

(తరువాయి 14 వపేజీలో)

పరకాయ ప్రవేశం

(10 వపేజీ తరువాయి)

శ్రమే!

విచిత్రంగా వుంది మీ జవాబు!

విచిత్రంగా ఎందుకున్నది! డిమాండ్ వున్నది గనుక రేటు పెరిగింది. రేటు తగ్గించుకుంటే డిమాండ్ తగ్గిందని ప్రచారం చేసేది కూడా వీళ్ళే! ప్రేమా విశ్వాసం అన్నవి అందర్లోనూ వుండవు. చాలా మంది ఎప్పుడెవరి నందు దొరుకుతుందా ఏమి వాగుదామా అని ఎదురు చూస్తూనే వుంటారు!

అంటే మీకు చాలా మంది మీద నమ్మకం లేదు! అవునా?

ఎల్లుండి మీరేమౌతాలో మీకు తెలుసా! మీ మీద మీకే నమ్మకం లేనప్పుడు యితర్లమీద ఎందుకుండాలి? నేనెవర్నీ నమ్మను. అది నా కనవసరం. మన రోజులు బాగుంటే మనచుట్టూ తిరుగుతారు. బాగుండని రోజున మనం వెళ్ళినా కనబడరు. అందుచేత నమ్మకాలన్న మాట శుద్ధ ఆత్మవంచన! మనం ఒప్పుకోం!!

మంచిది! పోతే, అనార్కలీగా దీపను ఎన్నిక చేశారు. ఏమిటామెలోని ప్రత్యేకత?

అందంగా వుంటుంది. చిన్న పిల్ల. చలాకీగా వుంటుంది!

చిన్నపిల్లే. కాని మరీ ఎదిగిపోయాయి యీ మధ్య అని పెద్ద కామెంట్ వినిపిస్తోంది ప్రజల నుంచి!

సరైన పనివున్న రోజున అవే కరిగిపోతాయి!

అంటే? ఇంతవరకూ ఆ పిల్లకు సరైన పనిలేదని మీ అభిప్రాయమా?

ఏం చూపించింది చెప్పండి! ఎక్కడ చూపించింది చెప్పండి! ఒక్క మా కర్ణలో తప్ప ఎవరు మెచ్చుకున్నారామెను? పని చేయించుకోవడం అంటే ఒళ్ళు బయట పారేయించడం కాదు. కొందరుచేస్తున్నదదే యిప్పుడు! మనకలాటి పనులు చేతకావు రిజల్టు రానంతవరకూ గుంజీలు తీయిస్తాం!

ఓకే! మీ వల్లనైనా కాస్త నా జూకు వడుతుందేమో చూద్దాం! వస్తా! నమస్తే!

సినీసింద్రీలు

(13వ పేజీ తరువాయి)

ముఖ్యంగా పైకి రావాలన్న కోరిక అడుగున వున్న వాళ్ళకే గదా ఎక్కువగా వుంటుంది? అటువంటప్పుడు ఏదో సినిమా తీసుకుని ఏ కష్టాల్లోపడి రేపు గొప్పవాణ్ణి కావాలనుకుని ఎవరైనా ఆశిస్తే అందుకు ప్రయత్నిస్తే తప్పేమిటి? అందరూ పుట్టుకతోనే స్టేటస్‌తో డబ్బుతో పుట్టరుగా? నేను శుద్ధ 'రాటన్ లైఫ్' లోంచి వచ్చానని మీసాటి తార కె. ఆర్. విజయ సగర్వంగా ఒప్పుకోలేదు? ఎంతటి చిందర వందరైన జీవితంలోంచి పైకి పైపైకి వచ్చిందామె చెప్పండి? చిన్న చిన్న గుడిసెల్లో పదికీ పాతిక్కీ పడుకున్నవాళ్ళెందరో అవకాశాలూ అదృష్టమూ కలిసొచ్చి యివ్వుడు 'అమ్మా' అని పిలిపించుకుంటూ పెద్ద పెద్ద బంగళాల్లో 'రాత్రికై దుపేలు' అంటూ కులకడంలేదా! రేసుకి ఆశతో ఎందరో వెడతారు. కొందరే గెలుస్తారు. గెలిచినవాడు ఓడినవాణ్ణి దౌర్భాగ్యుడనవచ్చునా — సపోజ తిరిగి కొంపకి చేరడానికి రెండు రూపాయలిమ్మని అడిగాడని! మీరు చెప్పిన నిర్మాతకూడా అంతే, ఏదో సాధించుకుందాం జీవితంలో అన్న తపనతో ఓ రాయి వేశాడు 'సినిమా' అంటూ! అది స్టేటస్సున్న మీలాటి వారికి తగిలింది. ఆ తర్వాత కృంగిపోయి వుంటాడు. అంతే గదా మేడమ్ ?!

సిరినివాస్ (జర్నలిష్టు)

టెక్నీషియన్ లేఖ

జ్ఞానకిగారూ, నమస్కారం! అన్యధా అనుకోవద్దు నాలేఖ చదివి. నేను ఏడెనిమిది చిత్రాలకు దర్శకత్వం వహించాను. దాదాపు ఒకటో అరో తప్పితే అన్నీబాగా నడిచాయి. నాకు చాలా మంచి పేరొచ్చింది. నాకిప్పుడు ఏడాదిపాటుగా ఒక్క చిత్రం కూడా లేదు. పిల్లా మేకా తో కట కట లాడి పోతున్నాను. నేను పని చేసిన కంపెనీలన్నిటిలోను తొలుత నన్ను ఉపకరించుకున్నారే తప్ప తర్వాత వాళ్ళ 'కులం' వాళ్ళనే వేసుకున్నారు. ఎక్కడకు వెళ్ళినా 'మాకు మా వాడున్నాడండి' అంటున్నారు చప్పరిస్తూ. నిర్మాతకు స్టేటస్సూ స్టేచరూ అర్హత (ఆర్థింగా) వుండాలన్నారు సావాసగాళ్ళు శత దినోత్సవ సభలో. ఇవన్నీ వుండాలి. ఒప్పుకుంటాను. కాని ప్రేమ విశ్వాసం అభిమానం మానవతా దృక్పధం కుల సహనం గుర్తింపు యివేవీ అక్కర్లేదా? ఇవన్నీలేని డబ్బు ఒకటే స్టేటస్సా? ఏమంటారు—ఇప్పటి నా దరిద్ర స్థితికి నేనే కారణం అంటారా! నా పొజిషన్‌లోకి వచ్చి ఆలోచిస్తే నాతప్పేదీ లేదని మీరు ముమ్మాటికీ ఒప్పుకుంటారు. కాని

అవి ఇవి

(4వ పేజీ తరువాయి)

"ఎలా?"—అడిగింది.

"నువ్వక్కడకు చేరవలసింది రాత్రి తొమ్మిదింటికి. మళ్ళీ నేను నిన్నిక్కడకు చేర్చేది ఉదయం అయిదున్నరకి! చాలా?!"—ఆశ్చర్య పోయిందామె!

"ఎలా"—అంది మళ్ళీ!

"ప్లెయిట్‌లో వస్తావు. ప్లెయిట్‌లో పోతావు. అదేం పెద్ద ప్రోబ్లెమా అంత వాడికి!"

"సరే!—కాని—"

"కానీ లేదు! వంకాయాలేదు! చెప్పినట్టు చెయ్! మరో కంటి వాడికి తెలియకుండా వెళ్ళొచ్చేస్తావ్!"

"ఆ బాధ్యత మీది! మిమ్మల్ని నమ్మి ఎప్పుడూ చెయ్యని పని చేస్తున్నాను"

"నన్ను నమ్మింది ఎవత్తీ మోసపోలేదు. బంగళాల మీద బంగళాలు కొనుక్కుంది. ఆలిండియా లీడర్ల మధ్య తిరుగుతోంది!

"అంటే? ఇలాటివి చాలా చేశారన్న మాట!"

"ఆ! చాలా అంటే చాలా కాదు! ఏదో చెయ్యక తప్పదుగా కొన్ని! నిన్ను గుంటూరుకు పంపిస్తున్నట్టే మంజూని పంపిస్తున్నాను హైద్రాబాద్‌కి! తప్పదు-పైకి రావాలంటే యిలాటివన్నీ. తప్పదు!

"అక్కడ కూడా మాట్లాడేశారా ?"

"మక్కచావు చచ్చాను నీలాగే ఆమెను కూడా ఒప్పించడానికి! అదంతా ఒదిలెయ్ ఆరోజు 6 గంటలకి రెడీగా వుండాలి..." అంటూనే తుర్రుమన్నాడు రామ్ కార్లో వెనక్కి కూడా తిరిగి చూడకుండా!

'నేనూ బాగుండా' లని కోరుకునే వాళ్ళకి ఏదో అర్హత ఉండాలన్నారు మీరు. ఏమిటి ఆ అర్హత? నా చరిత్ర వింటే నాకు ఏ అర్హత ముఖ్యంగా వుండి వుండవలసిందో గ్రహించ గలరుగా!? మరి సెలవు.

గిరి
దర్శకుడు

ప్రజల డబ్బేగా? ఇచ్చేస్తే పోలే!

ఎమర్జన్సీలో సెన్సారుకుగాను పంపబడ్డ 'కైసా కుర్సీకా' చిత్రం తాలూకు 'అవశేషాలు' సంజయ్ గాంధీకి చెందిన 'మారుతీ' ప్రాజక్టులో దొరికాయి. అమృత్ నహతా నిర్మించిన యీచిత్రం అప్పటి ప్రభుత్వానికి పక్కలోబల్లెం కావచ్చునన్న కారణంగా యిబ్బందుల్లో పడింది. సమాచార శాఖలో వుండవలసిన యీడబ్బాలు మారుతీకి ప్రయాణం చేసి 'దహనా' నికి నోచుకున్నట్టు వార్త! శుక్లామీదా సంజయ్‌మీదా సి. బి. ఐ. ఎంక్వైరీ సాగుతోంది. నాఫిలిం నాకివ్వాలి లేదా నష్టపరిహారం కోటిరూపాయలివ్వాలి అంటున్నాడు నహతా. ఫిలిం ఎక్కణ్ణుంచి వస్తుంది తగులడిపోయాక? డబ్బయితే పరవాలేదు ప్రజల దుందిగా ఇవ్వడానికి!